# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in


అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 288 | హైదరాబాద్ | శుక్రవారం | 10- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-


# తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు ముర్ము, మోడీల సంతాపం
- తొక్కిసలాట ఘటనపై మంత్రుల విచారం
- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శలు
- మృతుల కుటుంబాలకు 25 లక్షల చొప్పున పరిహారం
- అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు
- కొత్త ప్రదేశం ఎంపిక చేస్తే జాగ్రత్తలు తీసుకోరా
- అంబులెన్స్ ఆలస్యంపైనా అధికారులపై అసహనం
- బాధ్యతలు తీసుకున్నప్పుడు సక్రమంగా నెరవేర్చరా
- బైరాగిగడ్డ ఘటనా స్థలిని పరిశీలించిన చంద్రబాబు
- అధికారుల అలసత్వంపై తీవ్ర ఆగ్రహం



**తిరుపతి,ప్రజాక్షేత్రం:**

తిరుపతి తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైకుంఠ ఏకాదశికి ముందు ఇలాంటి ఘటన దురదృష్టకరమని మంత్రులు అన్నారు. తిరుపతి తొక్కిసలాటలో మృతిచెందిన వారికి ఏపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామని మంత్రి వెల్లడించారు. తిరుపతి ఘటనలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులను రుయా ఆస్పత్రి వద్ద రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, పార్థసారథి, ఆనం రామనాయణ రెడ్డి పరామర్శించారు. అనంతరం స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రులు పరామర్శించారు. ఆపై మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. బాధితులకు ప్రభుత్వం అండంగా ఉంటుందని మంత్రులు భరోసా ఇచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు మంత్రి అనగాని తెలిపారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. తిరుపతి ఘటనలో కుట్ర కోణం ఉందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నామని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అలాగే బాధ్యతారాహిత్యంగా పనిచేసిన వారిపై చర్యలు తప్పవని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం సొంతూర్లకు పంపుతామని, అలాగే గాయపడిన వారికి మెరుగైన చికిత్సకు చర్యలు మిగతా 2లో..

## ఏసీబీ విచారణకు హాజరైన మాజీ మంత్రి కేటీఆర్

- ఫార్ములా-ఈ కారు రేసు ఒక్క రూపాయి అవినీతి జరగలేదు
- రేవంత్‌రెడ్డి హామీలపై నిరంతరం నిలదీస్తాం : కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 9(ప్రజాక్షేత్రం:**

ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. మాజీ ఏఏజీ, న్యాయవాది రామచంద్రరావుతో కలిసి కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు వెళ్లారు. అంతకుముందు నందినగర్‌లోని తన నివాసంలో లీగల్ టీమ్‌తో చర్చించారు. అందేవిధంగా ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. కాగా, కేటీఆర్ ఏసీబీ విచారణకు వెళ్తుండటంతో పార్టీ మిగతా 2లో..

# అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

- బిల్లుకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్
- సత్వరం చట్టం అమలకు చర్యలు తీసుకుంటాం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి



**హైదరాబాద్,జనవరి9(ప్రజాక్షేత్రం:**

'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెల పటం తో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రిపొంగులేటి అధి కారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని మిగతా 2లో..

## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ



**భువనేశ్వర్,ప్రజాక్షేత్రం:**

విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, మిగతా 2లో..


## ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే పోటీ చేస్తున్నా : కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:**



దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో.. అధికార, విపక్ష పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారంటూ బీజేపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. న్యూ ఢిల్లీతోపాటు మిగతా 2లో...

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్



- ముగ్గురు నక్సల్స్ హతం

**ఛత్తీస్‌గఢ్, జనవరి 9(ప్రజాక్షేత్రం:**

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు మిగతా 2లో..

## జిహెచ్ఎంసి వద్ద కంట్రాక్టర్ల మెరుపు ధర్నా

- బకాయిల చెల్లింపు కోసం డిమాండ్
- పెట్రోల్ పోసుకుని కొందురు ఆత్మహత్యాయత్నం
- కంట్రాక్టర్లతో చర్చించిన కమిషనర్ ఇలంబర్తి




**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బల్దియా కాంట్రాక్టర్లు మెరుపు ధర్నాకు దిగారు. గురువారం ఉదయం కాంట్రాక్టర్లంతా ధర్నాకు దిగారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే తమకు రావాల్సిన బకాయిలు రూ. 1100 కోట్లు చెల్లించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ మిగతా 2లో..

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

శుక్రవారం 10 జనవరి 2025

# తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

మెదటిపేజీ తరువాయి

తీసుకుంటున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. కాగా.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సాధారణ భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాటు చేసిన టోకెన్ కేంద్రాల వద్ద తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో ఊపిరాడక అనేక మంది అల్లాడిపోయారు. ఈ ఘటనలో ఆరుగురు మృత్యువాత పడగా.. చాలా మంది గాయపడ్డారు. క్షతగాత్రులు ప్రస్తుతం రుయా, స్విమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరోవైపు మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అవడంతో.. వారి వారి స్వగ్రామాలకు ప్రత్యేక అంబులెన్స్‌లో పోలీసులు తరలించారు. అలాగే తొక్కిసలాటపై తిరుపతి పోలీసులకు తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. బైరాగిపట్టడి రామానాయుడు స్కూల్ దగ్గర జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కోరారు.

### తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో చాలా మంది మరణించారని తెలిసి బాధపడ్డాను. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని రాష్ట్రపతి ముర్ము ఎక్స్ పై ఒక పోస్ట్‌లో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం పట్ల సంతాపం తెలిపారు. ఈ మేరకు ఎక్స్ పై ఒక పోస్ట్‌లో ప్రధానమంత్రి కార్యాలయం ఇలా పేర్కొంది. 'ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. తమ సన్నిహితులను మరియు ప్రియమైన వారిని కోల్పోయిన వారి పట్ల నా సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. బాధితులకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది.' అని పేర్కొన్నారు. తిరుమల కొండలపై వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్ల కోసం బుధవారం రాత్రి వందలాది మంది భక్తులు పోటీ పడుతుండగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా, డజన్ల కొద్దీ మంది గాయపడ్డారు.

### తిరుపతి ఘటనపై చంద్రబాబు సీరియస్

తిరుపతి తొక్కిసలాట ఘటన నేపథ్యంలో అధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిని వదిలే సమస్యే లేదని హెచ్చరించారు. టీటీడీ అధికారులపైనా సీఎం సీరియస్ అయ్యారు. ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కొత్త ప్రదేశంలో పంపిణీకి సిద్ధమైనప్పుడు అధికారులు ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. పలువురు అధికారులు సీఎంకి సమాధానం చెప్పారు. డిఎస్పీ వల్లే ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. భక్తులు మొదట ప్రశాంతంగానే ఉన్నారని.. ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోకుండా డిఎస్పీ గేటు తెరవడంతో ఈ ఘటన చోటుచేసుకుందని అధికారులు సమాధానమిచ్చారు. అనంతరం సీఎం బాధితులను కలిసేందుకు ఆస్పత్రికి వెళ్లారు. వాళ్ళు ఎవరో పెట్టారని మీరు కూడా అదే ఫార్ములాను పాటించడమేంటని సీఎం ఫైర్ అయ్యారు. 'ఘటన జరకముందు చేస్తే అడ్మినిస్ట్రేషన్ జరిగాక చేస్తే గుడ్ అడ్మినిస్ట్రేషన్ ఎలా అవుతుంది? టెక్నాలజీని వాడుకుని టికెట్లు ఇవ్వడం తెలియదా? జేఈవోగా మీరు చేయాల్సిన బాధ్యత గుర్తులేదా? భక్తుల రద్దీనీ దృష్టిలో పెట్టుకుని టికెట్లు ఇవ్వాలని తెలియదా? భక్తుల నుంచి ఫిర్యాదు వస్తే మీరేం చేశారు? ఘటన తరువాత మీరు చేసింది ఏంటి? కనీసం వాట్సాప్ గ్రూప్ ద్వారా మీ సిబ్బంది అదేశాలు ఇవ్వలేరా?' అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. తిరుపతిలో తొక్కిసలాట



జరిగిన ప్రాంతాలను ఏపీ సీఎం చంద్రబాబు పరిశీలించారు. విజయవాడ నుంచి బయల్దేరి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి తిరుపతి వచ్చారు. నగరంలోని బైరాగిపట్టెడ వద్ద ఘటనాస్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఘటనకు గల కారణాలు, ప్రభుత్వం తరఫున బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తితిదే ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. 'భక్తుల రద్దీ పెరుగుతుంటే తితిదే అధికారులు ఏం చేస్తున్నారు? ప్రతి ఒక్కరికీ చెబుతున్నా.. బాధ్యత తీసుకున్నప్పుడు దాన్ని నెరవేర్చాలి. తమాషా అనుకోవద్దు' అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం అంబులెన్స్‌ల లభ్యత గురించి సీఎం ఆరా తీశారు. బైరాగిపట్టెడలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన.. కలెక్టర్, ఎస్పీపై, అలాగే టీటీడీ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు కేటాయించిన పోలీసు అధికారికి ఎలాంటి జాగ్రత్తలు చెప్పారని అడిగారు. ఇది క్షమించాల్సిన తప్పు కాదన్నారు. టికెట్లు పంపిణీ కేంద్రంలో తొక్కిసలాటల నియంత్రణకు ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. ఇంతమంది అధికార యంత్రాంగం ఉండి టికెట్ల పంపిణీ ఎందుకు సవ్యంగా చేయలేకపోయారు?.. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో ఎన్ని టికెట్లు జారీ చేశారు... ఘటనా స్థలానికి అంబులెన్స్ ఎన్ని గంటలకు వచ్చిందంటూ వరుసగా సీఎం ప్రశ్నలు సంధించారు. భక్తుల రద్దీ పెరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని.. పద్ధతి ప్రకారం పనిచేయడం నేర్చుకోవాలని హెచ్చరించారు. బాధ్యత తీసుకున్నవారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పరిమితికి మించి భక్తులను లోపలికి ఎందుకు పంపించారని అడిగారు. భక్తులను బయటకు వదిలేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి కదా అంటూ చంద్రబాబు ఫైర్ అయ్యారు. ఈ కేంద్రం వద్ద ఎందుకు ఫెయిల్యూర్ అయ్యారు. భక్తులను ఉంచేందుకు కొత్త ప్లేస్ ఎంపిక చేసుకున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి కదా. ఇక్కడ నియమించిన పోలీస్ ఆఫీసర్‌కు జాగ్రత్తలు చెప్పారా. ఆ గేటు తీస్తే తొక్కిసలాట జరుగుతుందని ఎందుకు ఊహించలేదు' అంటూ కలెక్టర్‌పై చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు వెంట మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు తదితరులు ఉ౦

## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

మెదటిపేజీ తరువాయి

రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హోటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

## జిహెచ్ఎంసి వద్ద కంట్రాక్టర్ల మెరుపు ధర్నా

మెదటిపేజీ తరువాయి

క్రమంలో ఓ కాంట్రాక్టర్.. ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పూనుకొన్నాడు. అక్కడే ఉన్న సహచర కాంట్రాక్టర్లు.. అతడి ప్రయత్నాన్ని అడ్డుకొన్నారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్ఎంసీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల బాధతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగారు. కార్యాలయం ప్రధాన ద్వారం ముందు బైఠాయించిన కాంట్రాక్టర్లు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏడాదిగా బిల్లులు చెల్లించడం లేదని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. ఇంతలోనే ఉన్నట్టుండి ఇద్దరు కాంట్రాక్టర్లు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. తోటి కాంట్రాక్టర్లు వారిని అడ్డుకుని పెట్రోల్ బాటిళ్లను లాగేసుకున్నారు. అప్రమత్తమైన జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లను చర్చలకు పిలిచారు. పెండింగ్ బిల్లులపై కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లతో చర్చలు జరిపారు. పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కాంట్రాక్టర్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వారిద్దరి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్ల ఆందోళనల నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

మెదటిపేజీ తరువాయి

చేసుకుంది. ఈ ఘటన లో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

## అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

మెదటిపేజీ తరువాయి

రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతిఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ - 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. రోఆర్-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యిందని వివరించారు.

## ఏసీబీ విచారణకు హాజరైన మాజీ మంత్రి కేటీఆర్

మెదటిపేజీ తరువాయి

శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ బిడ్డగా, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఒక కార్యకర్తగా, కేసీఆర్ సైనికుడిగా స్వచ్ఛమైన మనసుతో, నిర్మలమైన హృదయంతో మరోసారి చెబుతున్నా.. తెలంగాణ ప్రతిష్ట పెంచడానికి, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయం చేయడానికి, హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలపడానికి రాష్ట్ర మంత్రిగా ఎన్నో ప్రయత్నాలు చేశానన్నారు. అవి ఫలించి హైదరాబాద్, తెలంగాణ భారత దేశంలోనే ఒక ప్రధానమైన నగరంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించే స్థాయికి తీసుకొచ్చేలా పనిచేశాం. తొమ్మిదిన్నర పదేండ్ల తమ ప్రభుత్వంలో మా బావమర్దులకు రూ.11 వందల 37 కోట్ల కాంట్రాక్టులు ఇచ్చే దౌర్భాగ్యపు పని చేయలేదని తెలిపారు. మంత్రిగా నేను మంత్రి మండలిలో కూర్చుని నా కొడుకు కంపెనీలకు కాంట్రాక్టులు ఇచుకోలేదని పేర్కొన్నారు. కాంట్రాక్టులు ఇచ్చి ప్రతిఫలంగా ల్యాండ్‌క్రూజర్ కొనుక్కోలేదు. ఆ పనులు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు చేశారన్నారు. ఆ చావు తెలివితేటలు, అవినీతి తెలివితేటలు వాళ్లకే ఉన్నాయని పేర్కొన్నారు. నేను రూ.55 లక్షతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి పోయి దొరికిపోయిన దొంగను కూడా కాదని తెలిపారు. నేను నిఖార్సయిన తెలంగాణ బిడ్డఅని తేల్చిచెప్పారు. ఏ పనిచేసినా తెలంగాణ కోసం, హైదరాబాద్ ప్రతిష్టను పెంచడానికి చేశానని తెలిపారు. అరపైసా అవినీతి చేయలేదని, చేయబోము అని అన్నారు. కొంత మంది అర్థమై కానివాళ్లు, తెలిసీ తెలియని వాళ్లు, ఏదో కొంత బురదజల్లి తాత్కాలికంగా మీడియా మేనేజ్‌మెంట్ ద్వారా రాజకీయ పబ్బం గడుపుకోవాలనుకునే కాంగ్రెస్ వాళ్లకు చెప్పేదొకటే.. నిజం నిలకడమీద తెలుస్తుందన్నారు. మీరు ఇవ్వాళ జల్లే బురద నన్నుగానీ, మా పార్టీని కానీ ఎట్టి పరిస్థితుల్లో మాదృష్టిని మరల్చలేదన్నారు. మేము మాట్లాడుతూనే ఉంటాం. కొట్లాడుతూనే ఉంటాం. గత ఏడాది కాలంగా విద్యుత్ చార్జీలు పెంచొద్దని కొట్లాడింది బీఆర్ఎస్. లగచర్లలో రైతులను జైల్లో పెడితే అడ్డుకున్నది బీఆర్ఎస్. హైడ్రా పేరుతో ఇండ్లు కూలగొడితే అడ్డుకున్నది బీఆర్ఎస్. ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే అడుగడుగునా నిలదీసింది కేసీఆర్ బృందం. మా దృష్టిని మేం మరల్చం. నామీద కేసుపెట్టి నన్నేదో చేసి దానివల్ల మా పార్టీ క్యాడర్‌ను, నాయకత్వాన్ని నువ్వు దారి మళ్లింపు, దృష్టి మళ్లింపు దిశగా ప్రయత్నం చేస్తానని అనుకుంటున్నవ్ రేవంత్ రెడ్డి. అది నీవల్ల కాదు.
ముమ్మాటికీ నువ్విచ్చిన 420 హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం. ఇదే కాదు ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొం టాం. న్యాయస్థానాలపై, ఈ దేశంలోని చట్టాల మీద, భారత రాజ్యాంగంపై మాకు సంపూర్ణ గౌరవం, విశ్వాసం ఉన్నది. నువ్వు ఏ ప్రశ్నలన్నా అడుగు సమాధానం మావద్ద ఉంది. ఎందుకంటే మేం నిజాయితీగా ఉన్నాం. నీలాగా లుచ్చా పనులు చేయలేదు, తుచ్ఛపు పనులు చేయలేదు. చేయబోము. నికార్సయిన తెలంగాణ బిడ్డగా.. కేసీఆర్ రక్తం పంచుకుని పుట్టిన కొడుకుగా చెబుతున్నా.. తెలంగాణ కోసం అవసరమైతే చస్తాను తప్ప ఇలాంటి లుచ్చాల ముందు తల వంచను. తప్పకుండా కొట్లాడుతూనే ఉంటా. పోరాడుతూనే ఉండా. తెలంగాణ జయించేదాకా, కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణ బయటకు వచ్చేదాకా కొట్లాడుతూనే ఉంటా'నని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే పోటీ చేస్తున్నా : కేజ్రీవాల్

మెదటిపేజీ తరువాయి

మరో స్థానం నుంచి కేజ్రీ పోటీ చేయబోతున్నారంటూ బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. బీజేపీ నేతల ఆరోపణలను ఖండించారు. తాను కేవలం ఒక్క స్థానం నుంచే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, న్యూ ఢిల్లీ స్థానం నుంచి కేజ్రీ వరుసగా నాలుగోసారి పోటీకి సిద్ధమయ్యారు. ఈ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై బీజేపీ తరఫున మాజీ ఎంపీ పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు. మరోవైపు 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు 67, 62 స్థానాలతో ఆప్ క్లీన్ స్వీప్ చేసింది. హ్యాట్రిక్ విక్టరీతో మూడోసారి అధికారంలోకి రావాలని ఆ పార్టీ భావిస్తున్నది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

## ఐసిడిఎస్ సూపర్వైజర్, టీచర్ ఆయాలకు సన్మానం



**చింతపల్లి జనవరి 09(ప్రజాక్షేత్రం):**

మండల పరిధిలోని వెంకటేశ్వరనగర్(మాల్) అంగన్వాడి సెక్టార్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి బదిలీపై వెళ్లడంతో ఆమెతో పాటు అంగన్వాడి టీచర్లు సుగుణమ్మ, వినోద, అమృత, విమలతో పాటు ఆయలు రాములమ్మ, రంగమ్మ, రాములమ్మ, ఈశ్వరమ్మ వీడుకోలు పలికి గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు సుగుణ పార్వతి మాట్లాడుతూ...1983 నుంచి 2024 వరకు గర్భిని, బాలింతలతో పాటు చిన్నారులకు చేసిన సేవలు అమోఘమన్నారు. బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. విధి నిర్వహణలో జ్ఞానేశ్వరితో పాటు టీచర్లు చిత్తశుద్ధితో పనిచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట ఆంజనేయులు అరెస్టు సరికాదు

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎండి జబ్బార్



**వనపర్తి జనవరి 09(ప్రజాక్షేత్రం):**

గురువారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వనపర్తి పర్యటనకు వచ్చిన సందర్భంగా సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులును అరెస్టు చేసి పోలీసులు టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ తీవ్రంగా ఖండించారు. సిపిఎం ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకాలు చేయాలని గాని, అడ్డుకోవాలని గాని, నిరసన తెలిపాలని గాని సిపిఎం ఎలాంటి కార్యక్రమాలను రూపొందించలేదని అయినా ఇలాంటి అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యంలో పనికిరాదని అన్నారు. ఉప ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంగా ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజాసంఘమైన కనీసం దరఖాస్తులు ఇవ్వడానికి కూడా అనుమతులు ఇవ్వకపోవడం సరైనది కాదని విమర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ అరెస్టులు చేయరాదని కోరారు. ప్రజాస్వామ్యవాదులు అక్రమ అరెస్టులను ఖండించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ జనవరి 09(ప్రజాక్షేత్రం):**

ప్రజా గాయకుడు మిట్టపల్లి సురేందర్ జన్మదిన వేడుకలను గురువారం ఉస్మానియా యూనివర్సిటీలొ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. కేక్ కటింగ్ నిర్వహించి, శాలువలో పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పృధ్విరాజ్ యాదవ్, దరువు అంజన్న, దరువు ఎల్లన్న, నలిగంటి శరత్, ఫేమస్ సింగర్ మాట్ల తిరుపతి ఎమ్మార్పీఎస్ నాయకులు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా నూతన మండల అధ్యక్షులుగా రెండవసారి దాచేపల్లి నర్సింహా, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మంటిపల్లి శ్రీశైలం...





**నాంపల్లి జనవరి 09(ప్రజాక్షేత్రం)**

నాంపల్లి మండలం నూతన అధ్యక్షులుగా రెండవసారి దాచేపల్లి నర్సింహా మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మంటిపల్లి శ్రీశైలంను ఏకగ్రీవంగా నియమిస్తూ జిల్లా సంస్థగత ఎన్నికల అధికారి కట్ట సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా దాచేపల్లి నర్సింహా, మంటిపల్లి శ్రీశైలం, మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, గారికి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి గారికి, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.రానున్న స్థానిక ఎన్నికలో బిజెపి పార్టీని గ్రామ స్థాయిలో గెలిపించే విధంగా పని చేస్తమాన్నారు, దేశం కోసం ధర్మం కోసం నమ్మిన సిద్ధంతం కోస భారతీయ జనతా పార్టీ పని చేస్తుందని అన్నారు. నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ అనే అంత్యోదయ సిద్ధంతం కోసం పని చేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని కొనియాడారు

## పంచాక్షరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ




**నారాయణపురం జనవరి 09 (ప్రజా క్షేత్రం)**

ఈరోజు సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలో లింగ వారి గూడెం గ్రామంలో పంచాక్షరి ఫౌండేషన్ గార్లు సమకూర్చిన దుప్పట్లను సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా కోఆర్డినేషన్ లో 10 మంది కండరాల క్షిణిత తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు,దాతల చేతుల మీదుగా పంపిణీ దుప్పట్లు చేయడం జరిగింది అనంతరం అన్నదానము పండ్ల పంపిణీ చేయడం జరిగింది సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల మాట్లాడుతూ బాధితుల సమస్యలు వివరిస్తూ ఈరోజు మనకి దుప్పట్లు తెచ్చారని వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు దాత కారింగు పల్లవి గారు మాట్లాడుతూ 50 మందితో మరొక్క మంచి కార్యక్రమం చేద్దామని ఈ విషయాన్ని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేలాగా ప్రయత్నిస్తానని మాట్లాడారు ముందు ముందు మరికొన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల, పంచాక్షరి ఫౌండేషన్ ప్రతినిధులు యం.మంజుల గారు, సంగెపు విజయలక్ష్మి గారు,బోడ సునీత గారు, చాడ రమ్య తస్లిమ్,కారింగు వీరేందర్, జంపాల స్వామి మరియు లింగస్వామి తండా మహేష్ అధిక సంఖ్యలో వికలాంగులు తదితరులు పాల్గొన్నారు

## గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ ఉచిత పంపిణీ

- బంగారుగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ
- లక్ష్యసాధనకు పట్టుదల తోడైతే... విజయాన్ని ఎవరు ఆపలేరు....
- ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు





**చండూరు జనవరి 09(ప్రజాక్షేత్రం)**

లక్ష్యసాధనకు పట్టుదల తోడైతే, విజయాన్ని ఎవరు ఆపలేరని గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. చండూరు మండలం, బంగారుగడ్డ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఈ మెటీరియల్‌ను ఉపయోగించుకొని క్రమశిక్షణ, పట్టుదలతో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను మంచిగా చదివి, మార్చిలో జరగబోయే పరీక్షలను రాసి మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మీరు చదివిన పాఠశాలకు మంచి పేరు తెచ్చి, ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎవరు కూడా ఇంటి వద్ద సెల్ ఫోన్లు వాడరాదని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రామలింగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుకుంటారని, ఇటువంటి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందించడం గర్వించదగిన విషయమని గాంధీజీ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరసింహాచారి, టి. వెంకటేశ్వర్లు, బాబమ్మ, తులసి, యశోద, శోభారాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాదారులు తప్పక హెల్మెట్ దరించాలి

- చైనా మాంజా వాడకం నిషేదం

**నిజామాబాద్ జనవరి 09(ప్రజాక్షేత్రం):**



నిజామాబాద్ ఇంచార్జీపోలీస్ కమీషనర్ సి.హెచ్. సిందూశర్మ, ఐ.పి.యస్.,ఆదేశాను సారంగా జాతీయ రోడ్డు భద్రతా మాహెూత్సవాలు- 2025 అవగాహన కార్యక్రమములో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు ఆధ్వర్యంలో ఏర్పాటుచేయబడిన అవగాహాణ కార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు,ఐ.ఎ.ఎస్.జిల్లా జడ్జి సునితా కుంచాల సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి, అదనపు డి.సి.పి ( అడ్మిన్ )బస్వారెడ్డి, జిల్లా ట్రాన్స్పోర్టు కమీషనర్ దుర్గా ప్రమీల, ఆర్.టి.ఓ శ్రీ జె. ఉమామహేశ్వరరావు హాజరుఅయి జండా ఊపి ద్విచక్ర వాహన ర్యాలీ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిజామాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలోని ద్విచక్ర వాహనాదారులు తమ వ్యక్తిగత రక్షణ నిమిత్తం తప్పక హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా హెల్మేట్ ధరించకుండా వాహనాలు నడిపిన త్రిబల్ రైడింగ్ చేసిన వాహనాదారులు వాహనానికి సంబంధించిన పత్రాలు చూపించకపోయిన వారి పై మోటారు వెహికిల్ చట్టం క్రింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు.ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరిండం వలన తమప్రాణాలను కాపాడుకున్నవారు అవుతారని, దాని వలన తమ కుటుంబ సభ్యులు కూడా ఎంతో సంతోషంగా ఉంటారని, హెల్మెటు ధరించలేని సమయంలో ప్రమాద వశత్తుగా ఏదైనా ప్రమాదానికి గురి అయి అట్టి ప్రమాదంలో గాయాల పాలు కావచ్చు. లేదా ప్రమాదంలో మృతి చెందితే అట్టి కుటుంబాన్ని కన్నీటి పాలు చేసే పరిస్థితి వస్తుందని, కావున ప్రతిఒక్కరు హెల్మెటు ధరించి తమ ప్రాణాలను కాపాడుకొవడమే కాకుండా తన కుటుంబాన్ని సురక్షితంగా కాపాడుకున్నవారు అవుతారని తెలిపారు. ప్రజలరక్షణకోసం అన్నిచర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా వాహనాల తనిఖీలు, డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు వాహనాదారులు తప్పక వాహనానికి సంబంధించిన కాగితాలు తమవద్ద ఉంచుకోవాలని, ట్రాఫిక్ రుల్స్ తప్పక పాటించాలని. ప్రతి ఒక్కరు హెల్మెట్ దరించాలని, వాహనాలను అతి వేగంగా నడవపద్దని, త్రిబల్ రైడింగ్ చేయరాదని తెలియజేశారు.చైనా మాంజా ఎవ్వరయిన నిలువ ఉంచిన, ఎవ్వరయిన తయారుచేసిన. ఎవ్వరయిన అమ్మిన, అమ్మడానికి ఎవ్వరయిన ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడును. ఎవ్వరయిన బయట పడేసినట్లయితే ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉన్నది. విక్రయించిన మాంజాతో ఎదైనా ప్రమాదం జరిగినట్లయితే విక్రయ దారులు కూడా అట్టి కేసుకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. మరియు ఎవ్వరయిన పై సూచనలకు విరుద్ధంగా ఎవ్వరయిన చైనా మంజా నిలువచేసిన, అమ్మిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును అని అన్నారు. జిల్లా జడ్జిమాట్లాడుతూ ద్విచక్ర వాహనాదారులు తప్పకుండా హెల్మేటు ధరించాలని, ప్రజలందరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని, ఈ నెల రోజులలో ఈ మాహెూసోత్సవా లను అందరము విజయవంతం చేయాలని, ప్రజల ప్రాణాలను కాపాడటానికి అందరము ట్రాఫిక్ రూల్స్ పాటించే విధంగాకృషి చేయాలని అన్నారు. ప్రజలు ఎవ్వరూ కూడా చైనా మాంజా వాడకూడదూ అని ఎవ్వరైనా చైనా మాంజా వాడినట్లయితే వారికి 5 సంవత్సరాల జైలు శిక్ష లేదా 1 లక్ష రూపాయల వరకు జరిమాన గలదు అన్నారు.ఈ సందర్భంగా “ప్ల కార్డుల” ద్వారా ప్రదర్శించి, తదువరి హెల్మేట్లు ధరించిన వారికి గులాబి పువ్వాలు ఇచ్చి అభినందించారు. హెల్మేటు ధరించని వారికి కొత్త హెల్మేట్లు ఇచ్చి హెల్మేటు తప్పకుండా ధరించాలని సూచనలు ఇచ్చారు. అనంతరం ద్విచక్ర వాహనాల ర్యాలీ ఎన్.టి.ఆర్ చౌరస్తా నుండి ప్రారంభం అయి కోర్టు చౌరస్తా ,గ్లామర్ హెూటల్, తిలక్ గార్డెన్, ప్రభుత్వ హాస్పటల్, దేవి రోడ్డు, నెహ్రూ పార్కు, ఆర్.టి.సి బస్టాండ్, రైల్వే స్టేషన్, పోలీస్ హెడ్ క్వార్టర్కు చేరుకోవడం జరిగింది.

# మిషన్ భగీరథ నీరు కట్టడి



- నీటి ఫైపుకు ట్యాబ్ ఏర్పాటు

**పెద్దేముల్ జనవరి 9(ప్రజాక్షేత్రం)**

పెద్దేముల్ మండల పరిధిలోని గోట్లపల్లి పల్లె ప్రకృతి వనంలో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు అనే శీర్షికతో బుధవారం ప్రజాక్షేత్రం దినపత్రికలో ప్రచురించిన కథనానికి మండల అధికారుల ఆదేశాలు మేరకు, పంచాయతి కార్యదర్శి స్పందించింది వైపుకు ట్యాబ్ అమార్చి.. నీటిని కట్టడి చేశారు.దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

### గొట్లపల్లి పల్లె ప్రకృతి వనంలో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

- నీరు వృధాగా పోతున్న పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి.



**పెద్దేముల్ జనవరి 8(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల పరిధిలోని గొట్లపల్లి పల్లెప్రకృతి వనంలో మిషన్ భగీరథ నీరు చెట్లకు పారకుండ వృధాగా పోతుంది. నీరువృధాగా పోతుందని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు తెలియజేసిన తమకేమి తెలియదనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఈ మేరకు నీరు వృధాగా పోకుండా పైపుకు ట్యాబు అమర్చాలని గ్రామస్తులు కోరుతున్నా రు.

**ప్రజాక్షేత్రం స్పందన న్యూస్**

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వాలి

- సర్వేల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాజా అంజయ్య

**నారాయణపురం జనవరి 09(ప్రజా క్షేత్రం)**



మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ప్రత్యేక తెలంగాణ కోసం పార్లమెంట్ సభ్యులుగా కొనసాగుతూ, పార్లమెంట్లో తెలంగాణ కోసం కొట్లాడి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకుప్రత్యేక పాత్ర పోషించడం జరిగింది.అలాగే ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేగా గెలుపొంది, ఎంతోమంది పేద ప్రజలకు తన సొంత డబ్బులతో ఇల్లు లేని వారికి ఇల్లు మరియు తల్లి దండ్రులు కోల్పోయిన చిన్నారులకు లక్షల కొద్దీ రూపాయలు సహాయ సహకారాలు చేయడం జరిగింది.తెలంగాణలో ఒక మచ్చలేని నాయకులలో రాజగోపాల్ రెడ్డి గారు ఒకరు.రాజగోపాల్ రెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు (శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ) సర్వేల్ గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాజా అంజయ్య పత్రిక ప్రకటన ద్వారా కోరడం జరిగింది.రాజగోపాల్ రెడ్డి గారికి మంత్రిగా బాధ్యతలు ఇస్తే మునుగోడు నియోజకవర్గంస్యశ్యామలంగా అభివృద్ధి చెంది నియోజకవర్గం రూపు రేఖలు మారడం ఖాయం అని ఆయన అన్నారు.

# విద్యార్థులకు ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడలు దోహదపడతాయి

- డివైఎఫ్ఐ

**గట్టుపల్ జనవరి 09(ప్రజాక్షేత్రం)**



విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్నింపడానికి క్రీడలు చాలా ఉపయోగపడతాయని, గట్టుపల్ ఎంఈఓ అమృతా దేవి గారు అన్నారు, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా స్థానిక గట్టుపల్ హైస్కూల్లో క్రీడలను నిర్వహించారు, సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికితీయడానికి డివైఎఫ్ఐ మంచి ప్రయత్నం చేస్తుందని కొనియాడారు, అనంతరం డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా యువతీ, యువకులను, విద్యార్థి,విద్యార్థులను ఉత్తేజ పరచడానికి కుల,మత బేధాలు లేకుండా , విద్యార్థులు, యువతీ యువకులు స్నేహభావంతో మెలిగే విధంగా క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు, విద్యార్థులు అధిక సంఖ్యలోఈ పోటీలో పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, విద్యార్థులు చెడు మార్గంలో కాకుండా మంచి మార్గంలో నడిచి సమాజం మార్పుకు కృషి చేయాలని కోరారు, చిన్న వయసులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవడమే కాకుండా, డ్రైవింగ్ కి కావలసిన పరిమితులు లేకపోవడంతోటి కేసులయ్యే ప్రమాదం ఉంటుంది కాబట్టి, భవిష్యత్తులో విద్యార్థి భవిష్యత్తుకు ఆటంకం కలిగే పరిస్థితి ఉంటుందని, కాబట్టి విద్యార్థులు జాగ్రత్తగా కలివిడితోటి మెలగాలని కోరారు, అంతేకాకుండా విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు, భగత్ సింగ్ కలలుగన్న నవ సమాజ స్థాపన కోసం మరియు,విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాల అవకాశాలకై డివైఎఫ్ఐ పనిచేస్తుందని తెలియజేశారు, ఉపన్యాసం, ముగ్గుల పోటీలు, పాటలు, వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది, ఈ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయడం జరిగింది, భావన, చందన, వర్షిత, పావని , శ్రీవిద్య, అక్షయ్, తులసి మన విద్యార్థులు బహుమతులు గెలుచుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కన్వీనర్ పసుపుల ఏడుకొండలు, మాజీ డివిజన్ నాయకులు కర్నాటి సుధాకర్, కర్ణాటక వెంకటేశం, డివైఎఫ్ఐ నాయకులు పసుపుల నవీన్, జతిన్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పత్రికలలో వచ్చిన వార్తలకు స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అధికారులు

- ఏడవ వార్డులోని ప్రధాన మురికి కాలువలో నిండిన మట్టి ఇసుక తొలగింపు




**శంకర్ పల్లి జనవరి 09(ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డులోని ప్రధాన మురికి కాలువలో మట్టి ఇసుక నిండి ఇబ్బందులు పడుతున్న కాలనీవాసుల వార్తలు గురువారం పలు పత్రికలలో వచ్చిన సందర్భంగా స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, అధికారులు స్పందించి గురువారం మురికి కాలువలు నిండిన మట్టి ఇసుకను జెసిబి తో తీయించారు. దీంతో కాలనీవాసులు మున్సిపల్ చైర్ పర్సన్ కు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా ప్రధాన మురికి కాలువ లో మట్టి ఇసుక నిండడంతో అధిక మొత్తంలో మురికి కాలువల లో నీరు వచ్చి ప్రక్కనగల ఇండ్ల ముందర నిలిచేవి దీంతో ఈగలు, దోమల బెడద అధికంగా ఉండేది. మురికి కాలువలలో మట్టి ఇసుక తీయడంతో ప్రస్తుతం మురికి నీరు ప్రక్కలకు వెళ్లకుండా సరాసరి కాలువ ద్వారానే వాగులోకి వెళుతున్నాయి. 1997 సంవత్సరంలో ఈ ప్రధాన మురికి కాలువ నిర్మాణం అయింది. కాబట్టి ఈ కాలువను పునర్ నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

శుక్రవారం 10 జనవరి 2025

# విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క

**వనపర్తి,జనవరి 09(ప్రజాక్షేత్రం):**

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తాం. వనపర్తి జిల్లాలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రెండు విద్యుత్ ఉపకేంద్రాలను ప్రారంభిచుకోవడంతో పాటు 7 విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క.గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వనపర్తి జిల్లాలో పర్యటించి సుమారు రూ. 23.30 కోట్ల నిధులతో రెండు విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవంతో పాటు మరో 7 విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపనలు చేశారు.రేవల్లి మండలంలోని తల్పునూరు గ్రామంలో రూ.2.06 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం ,గోపాల్పేట మండల పరిధిలోని ఎదుట్ల గ్రామంలో రూ.1.96 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలను ప్రారంభోత్సవం చేశారు.అనంతరం వనపర్తి పట్టణం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు వనపర్తి మండలానికి చెందిన కాశీంనగర్, నాగవరం, మెట్టుపల్లి, చిననగుంట పల్లి, పెద్దమందడి మండలానికి సంబంధించిన పామిరెడ్డిపల్లి, గోపాల్పేట మండలం తాడిపర్తి, శ్రీరంగాపురం మండలానికి సంబంధించిన నగరాల ఉప విద్యుత్ కేంద్రాలను శంఖుస్థాపన చేశారు.అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న 50 మంది రైతులకు 50 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు.అనంతరం వనపర్తి జిల్లా ఐడిఓసి పైన పునరు ద్ధరణీయ విద్యుత్ శక్తిని సృష్టించేందుకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాలమూరు రంగారెడ్డి, ఇతర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వెనుకబడిన పాలమూరు జిల్లాను అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని అదేవిధంగా మిగులు విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు ఇస్తామని తెలియజేశారు. ఇందుకు యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్లల్లో ఉత్పత్తిని దుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో నేడు రెండు విద్యుత్ ఉప కేంద్రాలను ప్రారంభించడంతోపాటు మరో ఏడూ విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో విద్యుత్ తీగలు లైన్ మార్చడం, స్తంభాలు మార్చడం వంటింకార్యక్రమాలకి ఇప్పటికీ రూ. 45 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.రైతు భరోసా పై ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రతి వ్యవసాయ యోగ్యమైన భూమికి సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు క్యాబినెట్లో ఆమోదం తీసుకోవడం జరిగింది అన్నారు. జనవరి 26 నుండి అర్హులైన ప్రతి రైతుకు 12 వేల రూపాయలు రైతు భరోసాగా ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని జనవరి 26 నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, ఇంకా ఎవరైనా రుణమాఫీ కానివారు ఉంటే వారికి సైతం రుణమాఫీ చేయడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్ని సమస్యలు ఉన్నా రైతాంగానికి ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. ఉచిత విద్యుత్తు అనేది అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. ట్రాన్స్ఫార్మర్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రణాళిక



సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి ఆర్థిక శాఖ మంత్రి హామీతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ అయిదు సంవత్సరాల్లో లక్ష కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని హామి ఇచ్చారని గుర్తు చేశారు. లక్ష కోట్ల నిధులతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకొని రాష్ట్రంలో ముందు వరసలో పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రైతులకు ఇరిగేషన్ ఎంత ముఖ్యమో విద్యుత్ అంతే ముఖ్యమని చెప్పారు. ఈనెల చివర్లో జిల్లాలో భారీ రుణ మేలా, భారీ జాబ్ మేళ, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.స్థానిక శాసనసభ్యులు తుడి మెగా రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే వనపర్తి జిల్లాలో విద్యుత్ సమస్యల నివారణకు రూ. 40 కోట్లు మంజూరు చేశారని నేడు మరో 24 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రాలకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేసినందున ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో 14 సంక్షేమ వసతి గృహాలు అద్దె భవనాల్లో ఉన్నాయని వాటిని స్వంత భవనాలు నిర్మించుకునేందుకు రూ. 92 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. పెబ్బేరు లో ఒక సబ్ స్టేషన్, 30 పడకల వైద్య ఆరోగ్య కేంద్రం, ఘనపూర్ లో డిగ్రీ కళాశాల మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అదేవిధంగా వనపర్తి మున్సిపాలిటీ ని గ్రేడ్ 3 నుండి గ్రేడ్ 2 కు మార్చాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పడిన సంవత్సర కాలంలో రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి రూ. 78 వేల కోట్లు ఖర్చించేసిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, , మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, విద్యుత్ శాఖ సీఈ యు. బాలస్వామి, డైరెక్టర్ నందకిషోర్, ఎస్ ఈ రాజశేఖరం, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---

### సంక్రాంతి పండుగకు వెళ్లే వారికి

## వలిగొండ ఎస్సై సూచన



**వలిగొండ జనవరి 9 (ప్రజాక్షేత్రం)**

సంక్రాంతి సెలవులకు ఊర్లకు వెళ్లే వారికి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ఎస్సై యుగంధర్ పలు సూచనలు చేశారు మీరు ఊరికి వెళ్లేటప్పుడు విలువైన వస్తువులను తమతో తీసుకెళ్లాలని మరియు డబ్బులు బంగారం బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని చెప్పారు ఊరికి వెళ్లేవారు పక్కన ఇంటి వారికి చెప్పి పోవాలి అన్నారు ఇంటి చుట్టూ లైట్లు వేసి ఇంటి ఆవరణలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని వలిగొండ ఎస్సై తెలిపారు

## వలిగొండలో హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం జయప్రదం



**వలిగొండ జనవరి 9( ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో స్కిడ్ స్వచ్ఛంద భువనగిరి జిల్లా వారు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు హెచ్ఐవి ఎయిడ్స్ పైన వలిగొండలోని ఎస్ ఎం ఎల్ ఎన్ ఎస్ కార్ యూనియన్ డ్రైవర్లకు హెచ్ఐవి స్కానింగ్ పరీక్షలు చేయడంతో పాటుగా హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్కిడ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఓ ఆర్ డబ్ల్యు చామంతి. గౌర్రె సంతోష మరియు యూనియన్ అధ్యక్షులు కోక్కల సత్తయ్య గుండు వెంకటేష్ గంగారం రమేష్ కూర వెంకటేష్ మైలారం నరసింహ ఎండి ముబీన్ తోటరాములు కనకపోయిన రఘుపతి జిట్ట సత్యం మైసళ్ళ వెంకటేశం పబ్బు నాని బూడిద బాబు కొమ్మ గాని సురేష్ ఇతరులు పాల్గొన్నారు

---

# రోడ్డును కాపాడుకోవడం మా బాధ్యత

- మిర్ధాపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ
- మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న కట్టుబాటు



**నిజామాబాద్ జనవరి 09(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వం వేసిన బీటీ రోడ్లను మేము కాపాడుకుంటాం అని గ్రామ అభివృద్ధి కమిటీ వెల్లడించింది.నిజామాబాద్ జిల్లా ఆలూర్ మండలం మిర్ధాపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఒక నిర్ణయం తీసుకుంది.ఈ వేసవి వరి నాట్ల కొరకు రైతన్నలు ఎంతగానో ఉపయోగించే కేజ్విల్ ట్రాక్టర్ రోడ్డుపై నడిపిస్తే రోడ్లు పాడవడం జరుగుతుందని ఎక్కువ రోజులు రోడ్డు సర్వీస్ వస్తలేదని గమనించి వీడిసి ఓ నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వం నిర్మించిన బీటీ రోడ్లను కాపాడుకునే బాధ్యత మన అందరిదని కేజీవిల్ ట్రాక్టర్ రోడ్డుపై నడిస్తే జరిమానా ప్రకటించి అలాగే వారికి అందుబాటులో కేజీవిల్ ట్రాక్టర్ ను తీసుకు వెళ్లడానికి ఓ ట్రాలీని తయారు చేయించి గ్రామ రైతులకు డాక్టర్ యజమానులకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అధ్యక్షులు ఏనుగు నడ్పి సాయిరెడ్డి,ఉప అద్యక్షులు బానుప్రకష్,గడ్డం గంగారెడ్డి,తూర్పు సాయిరెడ్డి,దొడ్ల మహేందర్,ఎల్లుళ్ళ శ్రీకాంత్,సాయిలు, బూమన్న,మధు,దండు మోహన్,షఫీ,గొల్ల రాములు రైతులు గ్రామ ప్రజలు సహకరించారని అన్నారు.

---

# టి అర్ టి ఎఫ్ శంకర్‌పల్లి క్యాలెండరు ఆవిష్కరణ

**శంకర్ పల్లి జనవరి 09(ప్రజాక్షేత్రం):**

గురువారం శంకర్‌పల్లిమండల నూతనసంవత్సర2025 క్యాలెం డరును గౌరవ శంకర్‌పల్లి మండల్ విద్యా అధికారి అక్బర్ చేతు ల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా అక్బర్ గారు మాట్లాడుతూ టి అర్ టి ఎఫ్ ఉపాధ్యాయుల న్యాయమైన సమ స్యల గురుంచి నిరంతరంగా పోరాడుతున్నది అని అన్నారు శంకర్‌పల్లిలో దాదాపు 22 పాఠశాలలు కూడా వెళ్లి ఉపాధ్యా యుల సమస్యలు తెలుసుకొని టి అర్ టి ఎఫ్ క్యాలెండరు ఆవి ష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శంకర్‌పల్లి మండల్ అధ్యక్షులు నర్సింలు, జిల్లాఅధ్యక్షులు కొమ్ము లోకేశ్వర్, ప్రధాన కార్యదర్శి జామ కుషాల్ తదితరులు పాల్గొన్నారు.




---

# రైతుల భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారి జులూమ్

- దౌర్జన్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతుల పట్టాభూమి కబ్జా

**కొండాపూర్ జనవరి 09(ప్రజాక్షేత్రం):**

దౌర్జన్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు పట్ట భూమిని కబ్జా చేసి న సంఘటన కొండాపూర్ మండలం ముందేనిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్ళగా ఆ గ్రామానికి చెందిన అర్సగొల్ల లక్ష్మి, ఎర్వోళ్ల ఎల్లమ్మ, సాయి లక్ష్మమ్మ, నర్సగోల్ల కృష్ణ





రైతులుకు గ్రామ శివారులోని సర్వేనెంబర్ 60లో13గుంటల పట్టా భూమిని ఆనంద్ కుమార్ రెడ్డి,రాములు,కళ్యాణ్ కలిసి రైతుల పట్టా భూమిపై కన్నేసి అన్యాయంగా కబ్జా చేసి స్థానిక రైతులను బెదిరించి కబ్జా చేసి, చుట్టు ప్రహరీ గోడ నిర్మించి, ఇంటి నిర్మాణాన్ని నిర్మాణాలు నాల పర్మిషన్ లేకుండా, ఇష్టానుసారంగా నిర్మాణం చేపడుతూ..మా భూమిని ఎందుకు కబ్జా చేసావు అని ప్రశ్నిస్తే వారి పైన భౌతిక దాడులు, బెదిరింపులకు గురి చేస్తున్నాడు.

---

## వలిగొండలో హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం జయప్రదం



**వలిగొండ జనవరి 9 ప్రజాక్షేత్రం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో స్కిడ్ స్వచ్ఛంద భువనగిరి జిల్లా వారు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు హెచ్ఐవి ఎయిడ్స్ పైన వలిగొండలోని ఎస్ ఎం ఎల్ ఎన్ ఎస్ కార్ యూనియన్ డ్రైవర్లకు హెచ్ఐవి స్కానింగ్ పరీక్షలు చేయడంతో పాటుగా హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్కిడ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఓ ఆర్ డబ్ల్యు చామంతి. గౌర్రె సంతోష మరియు యూనియన్ అధ్యక్షులు కోక్కల సత్తయ్య గుండు వెంకటేష్ గంగారం రమేష్ కూర వెంకటేష్ మైలారం నరసింహ ఎండి ముబీన్ తోటరాములు కనకపోయిన రఘుపతి జిట్ట సత్యం మైసళ్ళ వెంకటేశం పబ్బు నాని బూడిద బాబు కొమ్మ గాని సురేష్ ఇతరులు పాల్గొన్నారు

# సైబర్ నేరగాళ్ల పై అవగాహన సదస్సు



**నిజాంబాద్ జనవరి 09(ప్రజాక్షేత్రం):**

మాక్లూర్ మండలం రామచంద్రపల్లి గ్రామంలో వెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఆహ్వాన సదస్సు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామ మహిళలకు రైతులకు కూలీలకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు లో భాగంగా సైబర్ మోసాలు ఓటిపి చెప్పమని ఆన్లైన్ షాపింగ్ చేయాలని వాట్సప్ లింకులు పెడతారు. దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి పి,ఎం,ఎస్,బి,వై.పి,ఎం,జె,జె,బి,వై అటల్ పెన్షన్ మరియు సుకన్య సమృద్ధి యోజన మరియు బ్యాంకు ఖాతాల గురించి నామిని కేవైసీ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్ గా ఎన్ ప్రసాద్,బి. రవి ఎన్. సాయిప్రసన్న పాలుగోన్నారు.

# సి సి రోడ్డు ప్రారంభం

- పాస్టర్ ప్రవీణ్ కుమార్, గ్రామ సీనియర్ నాయకులు.



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 9 ( ప్రజాక్షేత్రం ):**

తాండూర్ నియోజకవర్గం లోని యాలా ల మండలం అన్న సాగర్ గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభిం చడం జరిగింది. సీసీ రోడ్డు వేస్తున్న సందర్భంగా ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ రవికుమార్, శ్రీనాథ్, కే.మహేందర్, కే సుకుమార్ ,కే.దేవదానం, కే.విజయ్ కుమార్, కె. లాజర్ కే సాంసోన్, జి. ఎల్లేశం,జి శేఖర్, మరియు గ్రామ ప్రజలందరూ పాల్గొనడం జరిగింది.

### తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్

# రెచ్చిపోయిన దొంగలు



**మునుగోడు జనవరి 09(ప్రజాక్షేత్రం)**

మునుగోడులో రెచ్చిపోయి దొంగలు తాళాలు వేసి ఉన్న ఇండ్ల ను టార్గెట్ చేస్తూ దొంగతనానికి పాల్పడుతున్నారు ఒక్కరోజు ఐదుగురి ఇండ్లలో చొరబడి మూడు లక్షల 80 వేల నగదు 12 తులాల బంగారం అరకిలో వెండి పాటు బైకును ఎత్తుకెళ్లారు బాధితుల కేసు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

## రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శ్రీజ్యోతి భీమ్ భరత్

- ఉత్తర్వులు జారి చేసిన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ కమిటీ


ALL INDIA MAHILA CONGRESS

| | | | |
|---|---|---|---|
| 34. | Thatiparthi Shobha Rani | State Secretary | Jagityal |
| 35. | Sumalatha Cheruku | State Secretary | Siddipet |
| 36. | Janampeta Nagamani | State Secretary | Mahbubnagar |
| 37. | Marripelli Manjula | State Secretary | Karimnagar |
| 38. | Erravapu Samatha | State Secretary | Ranga Reddy |
| 39. | Daida Shailaja | State Secretary | Malkajgiri |
| 40. | Butreddy Srilatha Reddy | State Secretary | Janagon |
| | District Presidents | | |
| 1 | Shambula Usha Sree | District President | Khairatabad |
| 2 | Thota Devi Prasanna | District President | Kothagudem |
| 3 | Karnati Parvatamma | District President | Warangal |
| 4 | Rega Kalyani | District President | Mulugu |
| 5 | Tirumalapragada Anuradha | District President | Suryapet |
| 6 | M Laxmi | District President | Siddipet |
| 7 | Shrijyothi Pamena | District President | Rangareddy |
| 8 | Dobbala Soujanya | District President | Khammam |
| 9 | Badhike Indira | District President | Jangaon |
| 10 | Bank Sarala | District President | Warangal |
| 11 | Neelam Padma | District President | Yadadri Bhongiri |
| 12 | Gummadi Sridevi | District President | Jayashankar Bhupala Palli |
| 13 | Rajanala Laxmi | District President | Medchal Malkajgiri |
| 14 | Gopayani Madhavi | District President | Nalgonda |
| 15 | Ch Bhavani | District President | Nirmal |
| 16 | P Kavitha | District President | Secunderabad |
| 17 | Avasula Bhavani | District President | Medak |

This is for Press Release. Please do the necessary announcements.

Office of AIMC President



**శంకర్ పల్లి జనవరి 09(ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శ్రీజ్యోతి భీం భరత్ ఎన్నికయ్యారని పార్టీ జాతీయ కమిటీ ఢిల్లీ నుంచి గురువారం ప్రకటన విడుదల చేసింది. శ్రీజ్యోతి భీమ్ భరత్ ఇప్పటి వరకు జిల్లా ఉపాధ్యక్షురాలు పదవిలో ఉన్న ఆమె అనతి కాలం లోనే పార్టీ అభివృద్ధికి చేసిన కృషికి ఇది దక్కిన ఫలితం అని అభిమానులు, మహిళా కార్యకర్తలు, హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమ నేపథ్యం నుంచి ప్రజాస్వామిక రాజకీయాల్లోకి తన సహచరుడు, చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్చార్జి పామెన భీంభరత్ తో పాటు ప్రారంభించిన తన రాజకీయ ప్రస్థానం లో ఎల్లవేళలా పార్టీ అభివృద్ధికి, ముఖ్యంగా మహిళా సాధికారత సాధనతో పాటు, పార్టీకి మహిళలకు అనుసంధాన కర్తగా కీలక పాత్ర పోషించి, అందరి మన్ననలు పొందారు. ముఖ్యంగా చాలా కాలంగా నిస్తేజంగా ఉన్న జిల్లా మహిళా కాంగ్రెస్ ను పునరుద్ధరించి, పార్టీ కార్యక్రమాలలో మహిళా ప్రాధాన్యత పెంచడంలో శ్రీజ్యోతి భీం భరత్ చేసిన కృషి మరువలేనిదని ప్రజల అభిప్రాయం. ముఖ్యంగా ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న గ్రామీణ స్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి మహిళా కాంగ్రెస్ కమిటీలను అందరికీ ఆమోదయోగ్యంగా పునరుజ్జీవనం చేసి, పార్టీలో మహిళలకు సముచిత స్థానాన్ని, వారికి పార్టీ కార్యక్రమాల్లో భాగ స్వామ్యాన్ని కల్పించడంలో శ్రీజ్యోతి భీం భరత్ చేసిన కృషికి జిల్లా అధ్యక్షురాలు పదవి వన్నె తెచ్చింది అనేది జిల్లా మహిళా నాయకులు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఏకాభిప్రాయం. నేడు శుక్రవారం 9వ తేదీ ఉదయం గం.11:30 లకు నాంపల్లిలోని గాంధీ భవన్ లో ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ ఆదేశాల మేరకు తెలంగాణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుంటారు.

## పోలీసుల పనితీరుపై క్యూఆర్ కోడ్‌లో తెలియపరచండి

- సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి జనవరి 09(ప్రజాక్షేత్రం):**

పోలీసుల పనితీరును క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను తెలుప వచ్చుని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ స్పష్టం చేశారు. గురువారం జిల్లా పోలీ సు కార్యాలయంలో ఐదు అంశాలపై తమ అభిప్రాయాలు తెలిపేందుకు సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ తెలంగాణలో పోలీసుల సేవలపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు గురువారం డీజీపీ కార్యాలయంలో డీజీపీ జితేందర్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ను ఆవిష్కరించారని తెలిపారు. మరి ప్రధానంగా ఐదు అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలియపరచవచ్చుని ఫిర్యాదులు, ఎఫ్ఐఆర్, ఈ చాలన్ ట్రాఫిక్ ఉల్లంఘనలు, పాస్పోర్ట్ ధ్రువీకరణ ఇతర అంశాలపై క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి తమ అభిప్రాయాలు తెలపాలని కోరారు. పోలీసు సేవల అభిప్రాయాలను తెలుపాలనుకునే వారికి ప్రతి పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయం, రిసెప్షన్, పోలీసు స్టేషన్ ముందు బాగాన ప్రజలకు మంచిగా కనపడే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ ఉమామహేశ్వర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, వనపర్తి సీఐ కృష్ణ, రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ లు అప్పలనాయుడు, శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో 10/10 జీపీఏ సాధిస్తే విద్యార్థులకు రూ. 10 వేలు

- బిఆర్ఎస్ నాయకులు విఘ్నేష్ గౌడ్



**చేవెళ్ల, జనవరి 09(ప్రజాక్షేత్రం):**

పదో తరగతుల్లా 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ. 10 వేల చొప్పున నగదు బహుమతి అందిస్తానని గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు విఘ్నేష్ గౌడ్ ప్రకటించారు. గురువారం చేవెళ్ల లోని కస్తూర్బా గాందీ విద్యాలయంలోని విద్యార్థులకు ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ కృష్ణయ్య చేతుల మీదుగా 230 మంది విద్యార్థినిలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎట్టి పరిస్థితుల్లో అబద్ధం ఆడవద్దని, గొప్ప లక్ష్యం తో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ.. పదిలో 100 శాతం ఫలితాలు సాధించాలని, ఈ మేరకు టీచర్లు కృషి చేయాలని కోరారు. 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు తనవంతుగా రూ. 1000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. తహసీల్దార్ సైతం రూ.1000 ప్రకటించారు.

# చరిత్రలో చూడని ఘోరం ఇది

- ఖచ్చితంగా ప్రభుత్వం చేసిన హత్యలే
- తిరుపతి ఘటనలో చంద్రబాబు నిర్లక్ష్యం నిజం
- భజన పరుల కారణంగానే తిరుపతి ఘటన
- ఛైర్మన్, ఇవో తదితరులపై చర్యలు తీసుకోవాలి
- సనాతన సంరక్షకుడు ఏంచేస్తున్నారు
- పవన్ కళ్యాణ్ తదితరులపై రోజా విసుర్లు



**తిరుపతి, ప్రజాభూమి**

తిరుమల చరిత్రలో ఎప్పుడూ జరగని ఘోరం చూశామని మాజీ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. చంద్రబాబు అసమర్థత ఈ ఘటనతో స్పష్టమైందని విమర్శించారు.. ఘటనకు కారణమెవరో కనుక్కోకుండా నీతి మాలిన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. అధికారులను, టీటీడీ బోర్డును ఎవరు పెట్టారని ప్రశ్నించారు.. భక్తులకు సర్వీస్ చేయాలన్న ఉద్దేశ్యం ఎవరికి లేదన్నారు.. అధికారులు చంద్రబాబు దగ్గర భజన చేస్తూ తిరుగుతూ భక్తులను గాలికి వదిలేశారని విమర్శించారు.. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనకు ఎవరు బాధ్యులో తేల్చాలని డిమాండ్ చేశారు. అసమర్థ టీటీడీ చైర్మన్, ఎస్పీ, కలెక్టర్ వలనే ఈ పరిస్థితి వచ్చిందని.. వీరు ఎవరికీ భక్తి లేదన్నారు. చంద్రబాబు భజనే వీరికి ముఖ్యమంటూ విరుచుకుపడ్డారు. పోలీసులను చంద్రబాబు సేవలో పెట్టారని.. వచ్చిన భక్తులకు కనీసం సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. ఇది ప్రభుత్వం చేసిన హత్యలే అని.. అందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. హీరో అల్లు అర్జున్‌కు సంబంధం లేకుండా తొక్కిసలాట జరిగితే ఆయనపై కేసు పెట్టారని.. మరి తిరుపతి ఘటనలో చంద్రబాబు నుంచి బీఆర్ నాయుడు, ఎస్పీలపై కేసులు పెట్టాలన్నారు. గత ఏడాది వైసీపీ హయాంలో ఎలా చేశామో అందరూ చూశారన్నారు. భక్తులకు కనీస సదుపాయాలు లేవు.. ఘటనకు నిర్లక్ష్యం కారణం కాదు.. ఇవి ప్రభుత్వం చేసిన హత్యలు.. తెలంగాణలో చూసాం.. ఓ ఘటనలో మహిళ చనిపోతే అల్లు అర్జున్ పై కేసు పెట్టారు.. ఈ ఘటనలో చంద్రబాబు నుంచి క్రింది స్థాయి అధికారులు బాధ్యత వహించాలి.. ఘటనను ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనలా కేసులు నమోదు చేశారు.. విజయవాడ హైందవ శంఖారావంలో చెప్పారు.. హిందువులను కాపాడాలని చెప్పారు.. ఇప్పుడు ఆ పీఠాధిపతులు ఏమయ్యా రు.. తిరుమల లడ్డుపై బీజేపీ, టీడీపీ నేతలు ఎన్ని మాట్లాడారో అందరూ చూశారు.. మీరు చేస్తే కరెక్టు.. మరొకరు చేస్తే తప్పు అన్నట్లు చేస్తున్నారు.. ప్రధాని మోడీకి ఒకటే విజ్ఞాపన చేస్తున్నా.. బాధ్యు లను కఠినంగా శిక్షించాల న్నారు. సనాతన యోధుడు ఈ ఘటనకు ఏ ప్రాయశ్చిత్తం చేస్తారు.. చంద్ర బాబుతో రాజీనామా చేయిస్తారా.. మీరు చేస్తారా.. అంటూ పవన్ కళ్యాణ్‌పై విమర్శలు గుప్పించారు. హోం మంత్రి కేవలం ఇతరులను తిట్టడానికి తప్ప లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయటానికి పనికి రావ టం లేదు.. తొక్కిసలాటకు కారణమైన బాధ్యుతలపై క్రిమినల్ కేసులుపెట్టి లోపలేయాలి.. చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి వల్ల గోదావరి పుష్కరాల్లో 29 మంది ప్రాణాలు కోల్పోయారు.. ఘటనకు నిర్లక్ష్యం కార ణం కాదు.. ప్రభుత్వం చేసిన హత్యలు.. చంద్రబాబు వైఫల్యం, అసమర్దత వల్లే ఇంతమంది చని పోయారు.' అని మాజీ మంత్రి రోజా వ్యాఖ్యానించారు.చంద్రబాబు అసమర్ధ పాలనకు నిదర్శనంగా తిరుపతి ఘటన ఉందని మాజీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ కూడా దీనిపై స్పందించాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దారుణాలు జరుగుతున్నాయని అంటూ కామెంట్స్ చేశారు. సనాతన యోధుడిని అని చెప్పుకునే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారని నిలదీ శారు. కూటమి ప్రభుత్వం ఆరుగురిని చంపేసిందని.. ఎవరి నిర్లక్ష్యం వలన జరిగిందో తేల్చాలన్నారు. అందరిపై కేసులు పెట్టించుకుని విచారణ జరిపించుకోవాలని అన్నారు. చంద్రబాబు లెగ్ మహిమ వలన ఎప్పుడూ జనాల చావులు తప్పటం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.గోదావరి పుష్కరాల సమయంలో 29 మంది చనిపోయారని.. విజయవాడలో వరదల వలన 60 మంది చనిపోయారని.. అదంతా చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే అంటూ ఆరోపణలు గుప్పించారు. అయినా సరే ఈ పాలకులకు బాధ అనిపించటం లేదన్నారు. గేమ్ ఛేంజర్ సినిమా ఫంక్షన్ మీద ఉన్న పిచ్చి శ్రీవారి భక్తుల మీద ఎందుకు చూపటంలేదని ప్రశ్నించారు. టీటీడీని టీడీపీ ఆఫీసులాగ మార్చేశారని దుయ్యబట్టారు. వైకుంఠ ఏకాదశికి ఎలాంటి సౌకర్యాలు కల్పించాలో టీటీడీ ఛైర్మన్‌కు తెలీదన్నారు. ఆయనకు భక్తి భావమే లేదని.. అలాంటి వారికి ఛైర్మన్ పదవి ఎలా ఇస్తారని అన్నారు. ఎవరిని బలి చేద్దామా? అని టీటీడీ, ప్రభుత్వం ఆలోచన చేస్తోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఎస్పీని రక్షించటానికి డీఎస్పీ మీదకు నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సిన్సియర్‌గా స్పందించి విచారణ జరపాలని మాజీ మంత్రి ఆర్కే రోజా డిమాండ్ చేశారు.

# లడ్డూను రాజకీయం చేసినందుకే ఈ దుర్ఘటన

- తిరుపతి తొక్కిసలాటపై మాజీమంత్రి గుడివాడ దిగ్భ్రాంతి


**విశాఖపట్నం,ప్రజాక్షేత్రం:**

తిరుపతిలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మృతి చెందడంపై మాజీ మంత్రి, వైసీపీ అగ్రనేత గుడివాడ అమర్నాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ..తీవ్రంగా స్పందించా రు. గురువారం విశాఖలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తిరుపతి తొక్కిసలాట ఘటన బాధకరమని అన్నా రు. ఈ ఘటన చాలా దురదృష్టకరం.. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలి.. ఎక్స్‌గ్రేషియో కోటి రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లడ్డూని రాజకీయం చేశారు.. అందుకే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నా యని భక్తులు భావిస్తున్నారని అన్నారు. ఇందుకు కార ణమైన వారి మీద కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరా రు. మృతుల కుటుంబాలకు వైసీపీ తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని గుడివాడ అమర్నాథ్ అన్నారు. మోదీ భజన మానేసి తిరుపతిలో భక్తుల, సౌకర్యాల మీద దృష్టి పెడితే ప్రాణాలు పోయేవి కాదని అన్నారు. గతంలో పవన్ కల్యాణ్ సనాతన దీక్ష, హిందూ ధర్మ దీక్ష చేశారు ఇప్పుడు ఏ దీక్ష చేస్తారో చూస్తామని అన్నారు. ఈ పాప పరిహారం



ఎలా సరిదిద్దుకుంటారో, సనాతన ధర్మాన్ని కాపాడే నాయకుడు ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ఎలాంట్ గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో స్పష్టమైన ప్రకటన ఎందుకు ఇప్పించలేదని ప్రశ్నించారు. నిన్న మోదీ ఏపీకి ఎలాంటి హామీలు ఇవ్వలేదన్నారు. ఏపీ అభివృద్ధిపై మోదీ కట్టుబడి ఉన్నారా అని నిలదీశారు. గ్రీన్ హైడ్రోజన్, బల్క్ డ్రగ్ పార్క్ ఈ ప్రాజెక్టులు అన్ని మెజార్టీ గతంలోనివేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖపట్నానికి కొత్తగా ఏం తెచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. నిన్న సమావేశంలో ప్రధాని మోదీ భజన తప్పితే, ఏం కనిపించలేదని విమర్శించారు. స్టీల్ ఎలాంట్ గురించి కనీసం ఒక మాట.. ఎందుకు మాట్లాడలేదని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నిలదీశారు.

## అలా అయితే ఇండియా కూటమి ముగించండి : ఒమర్ అబ్దుల్లా



**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:**

జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం పార్ల మెంట్ ఎన్నికల వరకే అయితే 'ఇండియా' కూటమి పొత్తును ముగించాలని సూచించారు. ఆ కూటమికి నాయకత్వం, ఎజెండా వంటివి ఏమీ లేకపోవడాన్ని ఆయన విమర్శించారు. 'ఇండియా' కూటమిలో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడంపై గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఒమర్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. 'దీని గురించి నేను ఏమీ చెప్పలేను. ఎందుకంటే ఢిల్లీ ఎన్నికలతో మాకు సంబంధం లేదు. ఆప్, కాంగ్రెస్, క్షేత్రస్థాయిలో ఉన్న ఇతర పార్టీలు బీజేపీని ఎలా ఎదుర్కోవాలో నిర్ణయించుకోవాలి' అని అన్నారు. కాగా తనకు తెలిసినంత వరకు 'ఇండియా' బ్లాక్‌కు ఎలాంటి కాలపరిమితి లేదని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. అయితే దురదృష్టవశాత్తు కూటమి సమావేశాన్ని నిర్వహించడం లేదని చెప్పారు. దీంతో కూటమి నాయకత్వం, ఎజెండా, ఉనికి గురించి తనకు స్పష్టత లేదని అన్నారు. 'అది (ఇండియా బ్లాక్) కేవలం పార్లమెంట్ ఎన్నికల కోసమే అయితే వారు కూటమిని ముగించాలి' అని సూచించారు.

# విద్యార్థి ప్రాణం తీసిన రెసార్ట్

- వైల్డ్ వాటర్స్ రిసార్ట్‌లో ప్రమాదం
- భద్రత లేని రెసార్ట్ యాజమాన్యం

**శంకర్ పల్లి జనవరి 09(ప్రజాక్షేత్రం):**



శంకర్ పల్లి శివారులో గురువారం మద్యానం అందాజ 2 గంటల ప్రాంతంలో వైల్డ్ వాటర్స్ రిసార్ట్ లో జరిగిన ఘటనలో సదరు స్కూలు యాజమాన్యం పైన మరియు వైల్డ్ వాటర్స్ యాజమానయం పైన శంకర్ పల్లి పోలీసులుకేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ పాత బస్తీలోని శాలిబండ ఏరియా లోని "మదీనా మిషన్ హై స్కూల్" కి సంబందించిన 60 మంది విద్యార్థులు మరియు టీచర్లు కలిసి వైల్డ్ వాటర్స్ రిసార్ట్స్ కి ఎక్షకర్షన్ కొరకై వచ్చారు. పిల్లలు ఆడుకుంటున్న సమయంలో స్కూలుకి సంబందించిన ఎవరు కూడా వాళ్ళతో పాటు ఉండకపోవటం మరియు రెసార్ట్ యాజమాన్యం కనీస భద్రత చర్యలు తీసకోకపోవటం వల్ల ప్రమాద వశాత్తూ ఫైజన్ అన్సారీ అనే 6 వ తరగతి విద్యార్థి స్విమ్మింగ్ పూల్‌లో పడి ప్రమాద వశాత్తూ స్పృహ తప్పి పడి పోయాడు. చికిత్స నిమిత్తమై ఆసుపత్రి కి తరలిస్తున్న మార్గ మద్యంలోనే ఆ విద్యార్థి చనిపోయినాడు. అయితే మృతుని తండ్రి గులాం రసూల్ అన్సారీ యొక్క ఫిర్యాదు మేరకు ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకొని సదరు స్కూలు యాజమాన్యం పైన మరియు వైల్డ్ వాటర్స్ యాజమాన్యం పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంకరపల్లి ఇన్స్పెక్టర్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

- బిపేదల పాలిట ఆపద్బాంధవుడు
- మానవత్వాన్ని చాటుతున్న
- ఏఎంసి వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి.

**పెద్దేముల్ డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**



పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, డప్పు చెన్నప్ప గురువారం మృతి చెందా రు. ఈ విష యాన్ని తెలుసుకున్న కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బాధ్య త కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహా యాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఏ కుటుంబానికి ఆపద కలిగిన ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసా కల్పించారు. అంతే అంత్యక్ అయ్యా ఖర్చులు మొత్తం తనే భరించారు. ఈ సందర్భంలో బాధిత కుటుంబాన్ని సందర్శించి, మృతదేహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి, మీకు ఎప్పుడూ ఏ సమస్య వచ్చినా అండ గా ఉంటామని భరోసా కల్పించారు. ఈ మేరకు నారాయణరెడ్డి చేస్తున్న చిరు సహా యాన్ని ప్రశంసిస్తూ పేదల పాలిట ఆప ద్బాంధవుడుగా నిలుస్తున్నారని గ్రామస్తులు కొనియాడారు. గ్రామంలో ఏ కుటుంబా నికి ఇబ్బంది కలిగిన కుల మతాలకు అతీతంగా తన వంతు సహా యం అంది స్తున్నారని కొనియాడారు. ఈ కార్య కమంలో మాజీ సర్పంచ్ ప్రకాశం, గ్రామ కమిటీ అధ్యక్షుడు మైపూల్, హర్షవర్ధన్ రెడ్డి, మంగలి పాండు, శివారెడ్డి, గిడ్డ ఏసు, కాంతల్లి నరసింహులు, భీములు, దానియేలు తదితరులు పాల్గొన్నారు.




ప్రజాక్షేత్రం
శుక్రవారం 10 జనవరి 2025

# బీటౌన్ హీరో శ్రీలీల డేటింగ్



శ్రీలీల ఈ పేరు తెలియని వారు ఉండరు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టి తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. కొన్ని నెలల క్రితం వరకు వరుస ఫ్లాప్స్ చూసి.. ఇక శ్రీలీల పని అయిపోయింది అనుకున్నారు అంతా. కానీ, ఇటీవలే రిలీజైన 'పుష్ప 2'లో ఆమె చేసిన 'కిస్సిక్' సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా విపరీతమైన క్రేజ్‌ని సొంతం చేసుకుంది. ఈ సాంగ్ తర్వాత ఆమెను అంతా శ్రీలీలకు బదులు 'కిస్సిక్ లీల' అని పిలుస్తున్నారు. ఇదిలా ఉంటే.. శ్రీలీలకు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం నెట్టింట షేక్ చేసేస్తోంది. ఆమె ఓ బాలీవుడ్ హీరోతో డేటింగ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది శ్రీలీల తాజాగా ముంబైలో దర్శనమిచ్చింది. అక్కడ ఓ రెస్టారెంట్‌లో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్‌తో కలిసి కనిపించింది. వీరిద్దరూ రెస్టారెంట్ నుంచి బయటకు వచ్చిన అనంతరం మీడియాకి ఫోజులు ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు వీరిద్దరూ కలుసుకోవడంపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వీరు ఇప్పుడు ఎందుకు కలుసుకున్నారు..? ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారా..? అంటూ చర్చించుకుంటున్నారు. అయితే, మూవీ విషయమై ఆమె ముంబైకి వెళ్లినట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నారు. అక్కడ అనుకోకుండా ఇబ్రహీంని కలుసుకుందని చెబుతున్నారు. అంతకు మించి వారిద్దరి మధ్యా ఎలాంటి రిలేషన్‌షిప్ లేదని అంటున్నారు. అదే సమయంలో ఇబ్రహీం ఖాన్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇబ్రహీం సినిమాలో శ్రీలీలను నటిగా ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ గురించి చర్చల్లో భాగంగానే ఇద్దరూ కలిసినట్లు టాక్ వినిపిస్తోంది. మరోవైపు శ్రీలీల ప్రస్తుతం నితిన్‌తో కలిసి రాబిన్ హుడ్, పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల్లో నటిస్తోంది. వీటితోపాటు ప్రాజెక్ట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# ఆశక్తి రేకిస్తున్న అనూ ఇమ్మాన్యుయేల్ లుక్



మజ్ను సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలుకరించింది అనూ ఇమ్మాన్యుయేల్. తెలుగులో గోపీచంద్, అల్లు అర్జున్, పవన్ కల్యాణ్, రవితేజ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఈ యూనెటెడ్ స్టేట్స్ భామ పాపులర్ సినిమాటోగ్రఫర్ ఆండ్రీవ్ బాబు దర్శకత్వంలో సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి బూమరాంగ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. చీకట్లో ఉన్న ఓ ఇంటి ముందు డెడ్‌బాడీలు కనిపిస్తుండగా.. ఓ వ్యక్తి వాటి మధ్యలో నుంచి కుక్కను పట్టుకుని వస్తుండటం చూడొచ్చు. మరోవైపు అనూ ఇమ్మాన్యుయేల్ షాకింగ్‌లో ఉన్నట్టు కనిపిస్తుంది. మొత్తానికి ఈ సారి ఏదో సస్పెన్స్ స్టోరీతో పక్కా హిట్ కొట్టేందుకు రెడీ అవుతుందని అర్థమవుతోంది. ఈ చిత్రంతో ఆండ్రీవ్ బాబు దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఆండ్రీవ్ బాబు ఈ చిత్రానికి కెమెరామెన్‌గా కూడా పనిచేస్తుండటం విశేషం. యూనిక్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీలో శివ కందుకూరి లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెన్నెల కిశోర్, వైవా హర్ష ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, మై3 ఆర్ట్స్ బ్యానర్లపై లండన్ గణేశ్, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ఊట్ల నిర్మిస్తున్నారు. సితార ఫిలిమ్స్ లిమిటెడ్ లైన్ ప్రొడక్షన్ పనులు చూసుకోనుంది.రెండు స్టోరీ లైన్స్ ఆధారంగా కర్మ థీమ్‌తో సమాంతరంగా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే తెలియజేశారు. లండన్‌లోని అందమైన లొకేషన్లలో కొనసాగుతోంది. ఆండ్రీవ్ బాబు రామ్ నటించిన కందిరీగ, ఎందుకంటే ప్రేమంటే, సాయి దుర్గ తేజ్ నటించిన తేజ్ ఐ లవ్ యూ చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేశాడు. గతేడాది రవితేజతో కలిసి నటించిన రావణాసుర, కార్తీతో నటించిన జపాన్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. దీంతో తన ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకుంది అనూ ఇమ్మాన్యుయేల్.

# శ్రద్ధాకపూర్ న్యూ హెయిల్ స్టైయిల్



తెలుగులో సూపర్ క్రేజ్‌తోపాటు మంచి ఫ్యాన్ బేస్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్. ప్రభాస్‌తో కలిసి నటించిన సాహెూ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. శ్రద్ధాకపూర్ ఓ వైపు గ్లామరస్ రోల్స్ చేస్తూనే మరోవైపు నట నకు ఆస్కారమున్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్‌ది టౌన్ గా నిలుస్తుంటుంది. గతేడాది స్త్రీ 2 సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ భామ నెట్టింట ఎంత చురుకుగా ఉంటుందో తెలిసిందే. తాజాగా శ్రద్ధాకపూర్ న్యూహెయిర్ కట్ చేయించుకుంది. సెలూన్‌లో హెయిర్ స్టైల్ సెట్ చేయించు కున్న తర్వాత సెల్ఫీ దిగిందిశ్రద్ధా కపూర్ కొత్త సంవ త్సరం.. కొత్త జుట్టు.. అంటూ న్యూ హెయిర్ స్టైల్‌కు క్యాప్షన్ ఇచ్చింది. ఇప్పు డీ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతు న్నాయి. ఇంత కీ శ్రద్ధా కపూర్ ఇలా కొత్త హెయిర్ స్టైల్ చేయించుకోవడం వెనుక సీక్రెట్ ఏమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటు న్నారు మూవీ లవర్స్. స్త్రీ 2 తర్వాత శ్రద్ధా కపూర్ నుంచి కొత్త సిని మా ప్రకటన రావాల్సి ఉంది.

# సోషల్ మీడియాలో వేధింపులు

## - పోలీసులను ఆశ్రయించిన మరో నటి



సోషల్ మీడియా ద్వారా వేధింపులు పెరిగిపోతున్నాయి. సామాన్యులతోపాటు పలువురు సెలబ్రిటీలు కూడా లైంగిక వేధింపులకు గురవుతున్నారు. మొన్నటికి మొన్న మలయాళీ బ్యూటీ హనీరోజ్.. సోషల్ మీడియా ద్వారా తనను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో నటికి కూడా అదే పరిస్థితి ఎదురైంది. కథానాయిక నిధి అగర్వాల్ సోషల్ మీడియాలో వేధింపులు ఎదుర్కొంది. ఈ విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోషల్ మీడియా ద్వారా తనను ఇబ్బందికి గురిచేస్తూ, వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాదు తనను చంపేస్తానంటూ బెదిరింపు కామెంట్స్ పెడుతున్నట్లు తెలిపింది. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరింది. నటి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, నిధి అగర్వాల్ ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్ట్స్ చేస్తోంది. ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పాన్ ఇండియా చిత్రాల్లో మెరిసేందుకు సిద్ధమైంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో 'హరిహర వీరమల్లు', పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'రాజా సాబ్'లో నటిస్తోంది. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. ఇక ఈ రెండు చిత్రాలతోపాటు తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తోంది ఈ ఇస్మార్ట్ భామ.

### సెట్‌లో బాలకృష్ణను

# హత్తుకొని ఏడ్చిన చిన్నారి

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమో షన్స్‌లో బిజీగా ఉంది టీం. కాగా ఈ సినిమా చివరి రోజు షూటింగ్‌లో భావోద్వేగపూరిత సన్నివేశం చోటు చేసుకుంది. డాకు మహారాజ్‌లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన వేద అగర్వాల్ తన నానాజీ (బాలకృష్ణ)కు వీడ్కోలు పలికే సమయం రావడంతో ఎమోషనల్ అయింది. కన్నీళ్లు పెట్టుకుంటున్న వేదను దగ్గరకు తీసుకొని ఓదార్చాడు బాలకృష్ణ. సెట్స్‌లో నటీనటుల మధ్య ఎలాంటి అనుబంధం ఉంటుందో కండ్లకు కట్టినట్టు చూపించే ఈ సీన్‌ను చూసి అక్కడున్న వాళ్లంతా భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవు తోంది. ఈ చిత్రంలో ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తు న్నారు. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాంది నీ చౌదరి ఇత ర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330